ప్రజాశక్తి

గురువారం 20 ఏప్రిల్ 2023

5

శ్రీ సత్యసాయి

'పది' మూల్యాంకనం మొదలు

అనంతపురం సిటీ : అనంతపురం నగరంలోని కెఎస్ఆర్ ప్రభుత్వ పాఠశాలలో పదోతరగతి మూల్యాంకనం బుధవారం నుంచి ప్రారంభం అయ్యింది. వివిధ జిల్లాల నుంచి వచ్చిన పదవ తరగతి జవాబు పత్రాలను ఉపాధ్యాయులు దిద్దారు. మూల్యాంకనం కార్యక్రమాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.సాయిరాం పరిశీలించారు. ఈ సందరద్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ పదవ తరగతి జవాబు పత్రాలు రెండు లక్షలు అనంతపురం జిల్లాకు వచ్చాయన్నారు. వాటిని మూల్యాంకనం చేయడం కోసం 258 చీఫ్ ఎగ్జామినర్స్, 950 మంది అసిస్టెంట్ చీఫ్ ఎగ్జామినర్స్, 250 మంది స్పెషల్ అసిస్టెంట్స్‌ను నియమించినట్లు తెలిపారు. ఈనెల 26వ తేదీ వరకు జవాబు పత్రాల మూల్యాంకన కార్యక్రమం కొనసాగుతుందని చెప్పారు. విధులకు హాజరు అయిన సిబ్బందికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, ఫ్యాన్స్, వసతులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

నేడు ఆర్జేడీ ప్రతాప్ రెడ్డి రాక

ఎస్‌సిఇఆర్‌టి డైరెక్టర్, కడప ఆర్జేడీ, పదో తరగతి పరీక్షల జిల్లా అబ్జర్వర్ బి.ప్రతాప్ రెడ్డి గురువారం అనంతపురానికి రానున్నారు. జిల్లా కేంద్రంలో జరుగుతున్న పది మూల్యాంకనాన్ని పరిశీలించనున్నారు.

మరో విద్యుత్ ప్రాజెక్టు

◆ ఏర్పాటుకు ఎన్టీపీసీ శ్రీకారం

◆ మూడు వేల మెగావాట్ల హైబ్రిడ్ విద్యుత్ ఉత్పాదన

◆ కంబదూరు, తలుపుల్లో దాదాపు 30 వేల ఎకరాలు. ?

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

అనంతపురం జిల్లా ఇప్పుడు పెద్ద విద్యుత్ ఉత్పత్తి కేంద్రంగా మారుతోంది. ఇప్పటికే సోలార్, విండ్ పవర్ ఉత్పత్తి గణనీయంగా ఉంది. రాబోయే రోజుల్లో మరింతగా విస్తరించే సూచనలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే అదానీ సంస్థ సోలార్, పంప్డ స్టోరేజీ విద్యుత్ ఉత్పత్తి కేంద్రం ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్న విషయం తెలిసిందే. తాజాగా కేంద్ర ప్రభుత్వ రంగం సంస్థ అయిన ఎన్టీపీసీ కూడా ఉమ్మడి అనంతపురం జిల్లాలో రెండు చోట్ల మూడు వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల ఏర్పాటుకు శ్రీకారం చుడుతున్నట్టు సమాచారం. అనంతపురం జిల్లాలోని కంబదూరు, రామగిరి ప్రాంతాల్లోనూ, అటు సత్యసాయి జిల్లాలో తలుపుల, ఎన్పీకుంట ప్రాంతాల్లోనూ హైబ్రిడ్ సోలార్, విండ్ పవర్ ఉత్పత్తి కేంద్రాల ఏర్పాటుకు చర్యలు చేపడుతోంది.

గ్రీన్ హైడ్రోజన్ కోసం ~ క్లీన్ పవర్ ప్రాజెక్టు

కాలుష్య నియంత్రణలో భాగంగా ఇప్పుడు డీజల్, బొగ్గు ఇతర వాడటాన్ని తగ్గించి ప్రత్యామ్నయ ఇంధన వనరులను ఉత్పత్తి చేయాలని అంతర్జాతీయంగా ప్రయత్నాలు సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో గ్రీన్ హైడ్రోజన్ వాడకం కోసం హైడ్రోజన్ ఇంధన ఉత్పత్తి కేంద్రాల ఏర్పాటుకు దేశ వ్యాప్తంగా కసరత్తు సాగుతోంది. ఇందులో భాగంగా విశాఖపట్నంలో హైడ్రోజన్ ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు ఎన్టీపీసీ ముందుకొచ్చింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఒప్పందం సైతం ఈ సంస్థ చేసుకుంది. దీనికి అవసరమైన విద్యుత్‌ను అందించేందుకు ఇక్కడ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల ఏర్పాటు చేయాలని భావిస్తోంది. ఇందులో భాగంగానే కంబదూరు, తలుపుల ప్రాంతాల్లో మూడు వేల మెగావాట్ల హైబ్రిడ్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రం ఏర్పాటుకు ముందుకొచ్చినట్టు సమాచారం.

దాదాపు 30 వేల ఎకరాలు ?

ఈ రెండు ప్రాంతాల్లో ఎక్కడ సోలార్, విండ్ ఉత్పత్తి కేంద్రాలు ఏర్పాటు చేయడాని వీలుందన్న అధ్యయనాలతోపాటు, స్థల నిర్ధారణలను ఎన్ఆర్ఇడి సంస్థ చేపట్టింది. దీని ప్రకారం చూస్తే కంబదూరు ప్రాంతంలో కురాకులపల్లి, చెన్నంపల్లి, రాళ్లపల్లి, రాళ్ల అనంతపురం, పల్లూరు, రామాపురం గ్రామాల పరిధిలో 12 వేల ఎకరాల భూమి అనుకూలంగానున్నట్టు గుర్తించారు. ఇదే తరహాలో తలుపుల, ఎన్పీకుంట, కొంత భాగం కడప జిల్లాలో కలిపి తలుపుల, వెలిచెలిమెల, వేపమానిపేట, పెద్దన్నవారిపల్లి, పులిగుండ్ల, గౌకన్నపల్లి గ్రామాల పరిధిలో సుమారు 20 వేల ఎకరాల భూమి ఉన్నట్టు గుర్తించారు. మొత్తం కలిపి 30 వేల ఎకరాల వరకు భూ సేకరణ అవసరమయ్యే సూచనలున్నట్టు తెలుస్తోంది. భూసేకరణకు సంబంధించి ఇప్పటికే ప్రభుత్వం భూముల కేటాయింపులపై ఒక విధానాన్ని తీసుకొచ్చింది. ఏడాదికి ఎకరానికి రూ.30 వేలు లీజు చెల్లించే విధంగా నిర్ణయించిన విషయం తెలిసిందే. ఈ ప్రాజెక్టుకు ఏ పద్ధతుల్లో భూసేకరణ అన్నది చూడాల్సి ఉంది. గతంలో ఎన్పికుంటలో ఈ సంస్థ ఏర్పాటు చేసి ఉంది.

సామాన్యుడిపై ధరాభారం..!

◆ పెరిగిన ధరలతో జనం బెంబేలు

◆ గుదిబండగా గ్యాస్‌బండ

◆ సలసలా కాగుతున్న వంట నూనెలు

◆ పెనుభారంగా పెట్రో, విద్యుత్ ఛార్జీలు

ప్రజాశక్తి-హిందూపురం

పేదలు, దిగువ మధ్యతరగతి కుటుంబాల ఇంటి బడ్జెట్ తలకిందులైంది. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే నిత్యావసరాల కోసం నెలవారీ బడ్జెట్ రూ.15వేల నుంచి రూ.18వేలకు చేరింది. గతేడాదితో పోలిస్తేతే ధరలు పెరగటమే తాజా పరిస్థితికి కారణం. అయితే ఆ స్థాయిలో ఆదాయాలు లేకపోవడంతో ప్రతి ఒక్కరిలోనూ ఆందోళన నెలకొంది. ప్రస్తుతం మార్కెట్లలో పెరుగుతున్న నిత్యావసర సరుకులు, పెట్రో, గ్యాస్ ధరలు సామాన్యుల కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి. రెండు నెలల కాలంలో పలు నిత్యావసర వస్తువుల ధరలతో పాటు పెట్రోలు, డీజిల్, గ్యాస్, వంట నూనెలు, విద్యుత్ ఛార్జీలు సామాన్యులపై దండెత్తుతున్నాయి. పెరుగుతున్న ధరల దాడికి ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. గతంలో ఎన్నడూలేని విధంగా నూనెల ధరలు ఆకాశనంటుతున్నాయి. కిలో సన్‌ఫ్లవర్ నూనె రూ.145 నుంచి రూ. 150 ఉన్న ధర ప్రస్తుతం రూ. 195 నుంచి రూ. 200 వరకు చేరింది. పామాయిల్ ధర రూ. 120 ఉండగా ప్రస్తుతం రూ.160 వరకు పలుకుతోంది. వేరుశనగ నూనె ధర రూ.180 నుంచి రూ. 230 వరకు చేరింది. ఇలా పలు నూనెల ధరలు పెరుగుతున్నాయి. ఇదే అదనుగా భావించిన పలువురు వ్యాపారులు నో స్టాక్ పేరిట అధిక ధరలకు విక్రయిస్తున్నారు. పెట్రోలు, డీజిల్ ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. లీటరు పెట్రోలు రూ.115.30 పైసలుండగా, డీజిల్ రూ.101 కి చేరింది. కేంద్ర, రాష్ట్ర పన్నుల మోతతో ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. ఇంధనం ధరల పెంపు అన్ని రంగాలపై పడుతోంది. రవాణా ఛార్జీలు పెరగడంతో ప్రత్యక్షంగా, పరోక్షంగా ప్రజలపై భారాలు తప్పడం లేదు.

అదేబాటలో నిత్యావసరాలు

కూరగాయలు, నిత్యావసర ధరలు కూడా ఆకాశాన్ని అంటుతున్నాయి. గత నెలలో పచ్చిమిర్చి కిలో రూ.30 ఉండగా, ప్రస్తుతం రూ.45కు చేరింది. కిలో కంది పప్పు రూ.110 నుంచి రూ.130 వరకు, మినుములు రూ.100 నుంచి రూ.140, పెసరపప్పు రూ.100 నుంచి రూ.120, చక్కెర రూ.35 నుంచి రూ.45 వరకు, గోదుమలు రూ. 50 నుంచి రూ. 65 వరకు పెరిగాయి. మరో వైపు గ్యాస్ ధరలు నెలవారీగా పెంచుతుండడంతో రెక్కాడితే గాని డొక్కాడని కుటుంబాలకు మళ్లీ కట్టెల పొయ్యే దిక్కయ్యే పరిస్థితులు కనిపిస్తున్నాయి. గతేడాది 14 కిలోల సిలిండర్ ధర రూ.930 నుంచి దశల వారీగా పెరుగుతూ తాజాగా రూ.1210కి చేరింది. గ్యాస్ ధర పెంపుతో నెలకు జిల్లా ప్రజలపై రూ.అరకోటి మేరకు అదనపు భారం పడుతోంది. తాజాగా విద్యుత్ ఛార్జీలు సైతం సర్‌ఛార్జీల పేరుతో మోత మోగుతున్నాయి. యూనిట్ ధర పెరగడంతో ఏప్రిల్ ఒకటవ తేదీ నుంచి విద్యుత్ బిల్లులు భారం అదనంగా మారింది. గృహావసరాల విద్యుత్ ఛార్జీ రూ.0.40 పైసలు నుంచి రూ. 0.50 పైసల వరకు పెరిగింది.

పెరిగిన ఇంటి బడ్జెట్

మా ఇంట్లో నలుగురు కుటుంబ సభ్యులు ఉంటున్నాం. పెరిగిన ధరలతో నిత్యావసర సరుకుల కొనుగోలుకు కనీసంగా రూ.8వేలు వెచ్చించక తప్పడం లేదు. టూ వీలర్, పెట్రోల్ బిల్లు నెలకు రూ.3వేల చేరింది. విద్యుత్, పాల బిల్లు కలిపి మరో రూ.3వేలు అవుతోంది. ఇంటి పన్నులు పెరగటంతో ఇంటి అద్దె పెంచేశారు. గతంలో రూ.4,500 ఇప్పుడు రూ.5వేలు చెలించాల్సి వస్తుంది. తీసుకునే వేతనం చాలక అప్పులు చేయాల్సిన పరిస్థితి. ఆరోగ్య అవసరాలకు చేతిలో చిల్లిగవ్వ ఉండట్లేదు.

భాస్కర్, హిందూపురం.

ధరలను నియంత్రించాలి

పాలక ప్రభుత్వాలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామనే ప్రచారం విస్తతంగా చేస్తున్నాయి. మరో వైపు పన్నులు రూపంలో వసూలు చేస్తున్నాయి. ప్రతి కుటుంబంలో భార్యభర్తలు ఇద్దరూ కష్టపడినా కుటుంబ ఖర్చుల కోసం ఇబ్బందులు తప్పటం లేదు. పాలక ప్రభుత్వాలు చొరవ చూపాలి. ధరల నియంత్రణపై దష్టి పెట్టాలి.

మల్లికా బాను, గృహిణి, సిపిఐ కాలనీ, హిందూపురం.

మృతుల కుటుంబాలకు పరామర్శ

ప్రజాశక్తి-నార్పల

మండల పరిధిలోని నరసాపురం గ్రామానికి చెందిన ఆలం కష్ణుడు, దుర్గం గ్రామానికి చెందిన మాజీ డీలర్ నడిపన్న అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న టిడిపి రాష్ట్ర కార్యదర్శి, ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసానాయుడు ఆయా గ్రామాలకు వెళ్లి మతదేహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో బండ్లపల్లి సర్పంచి వెంకటనారాయణమ్మ, భక్తవత్సల, రవి, చంద్రబాబు, క్లస్టర్ ఇన్‌ఛార్జి తలారి కుళ్లాయప్ప, ఓబులయ్య, వెంకటేష్, యూనిట్ ఇన్‌ఛార్జి నాగభూషణ, సత్యనారాయణ, బయన్న, చిన్ననరసింహుడు, హనుమంత్, ఆదినారాయణ, నరసింహుడు, మారెప్ప, వెంకటరాముడు, డప్పు పెద్దన్న పాల్గొన్నారు.

బాలయ్య సినిమా వీరసింహారెడ్డి

శతదినోత్సవ వేడుకలకు అనుమతులివ్వని మున్సిపల్ శాఖ

'పురం' టిడిపి నాయకుల ఆగ్రహం

ప్రజాశక్తి-హిందూపురం

హిందూపురం శాసన సభ్యులు, సినీనటులు నందమూరి బాలకృష్ణ నటించిన వీరసింహా రెడ్డి చలన చిత్ర శత దినోత్సవ వేడుకలను ఈ నెల 23న హిందూపురం పట్టణంలోని ఎంజిఎం మైదానంలో నిర్వహించాలని చిత్ర యూనిట్‌తో పాటు బాలయ్య అభిమానులు సిద్ధమయ్యారు. దీని కోసం అనుమతులు ఇవ్వాలని కోరుతు మున్సిపల్ అధికారులకు ధరఖాస్తు చేసుకున్నారు. అయితే మున్సిపల్ అధికారులు ఎంజిఎం మైదానంలో వేడుకలను జరుపుకోవాడానికి అనుమతులను నిరాకరించారు. గతంలో కొన్ని వేడుకలకు ఎంజిఎం మైదానం ఇవ్వడం జరిగింది. కార్యక్రమం పూర్తి అయిన వెంటనే నిర్వహకులు వెళ్లి పోతారు.కార్యక్రమం సందర్భంగా చెత్త చెదారంతో పాటు దుర్గందం వెదజల్లే విధంగా వదలి పోతున్నారు. . దీనిని గమనించిన మున్సిపల్ కౌన్సిల్ పట్టణ ప్రజల ఆరోగ్య దృష్ట్యా ఎలాంటి కార్యక్రమాలకు ఇవ్వకుడదని తీర్మానించడం వల్ల ఇవ్వడానికి సాధ్యం కాదని అధికారులు తెలిపారు. దీంతో టిడిపి నాయకులతో పాటు బాలయ్య అభిమానులు బుధవారం మున్సిపల్ కార్యాలయం ముందు ఆందోళనకు సిద్దం అయ్యారు. మున్సిపల్ అధికారులు అనుమతులు నిరాకరించడంతో బాలకృష్ణ అభిమానులతో పాటు, స్థానిక టిడిపి నాయకులు కార్యక్రమ నిర్వహణ అనుమతులపై తర్జన భర్జన పడుతున్నారు. అనుమతుల నిరాకరణ విషయంలో స్థానిక వైసీపీ నాయకులు తీవ్రస్థాయిలో ప్రయత్నిస్తున్నట్లు టిడిపి నాయకులు ఆరోపిస్తున్నారు.

ముస్లిములకు నిత్యావసరాలు పంపిణీ

ప్రజాశక్తి - అనంతపురం

నిత్య సురభి ఛారిటబుల్ ట్రస్టు "పుట్టినిల్లు" ఆశ్రమం ఆధ్వర్యంలో బుధవారం ఛైర్‌పర్సన్ డా. ఎస్.నిర్మలమురళి పేద ముస్లిం కుటుంబాలకు నిత్యావసర సరకులు పంపిణీ చేయడంతో పాటు అన్నదానం చేశారు. రంజాన్ మాసం పురస్కరించుకొని స్థానిక ఆదర్శనగర్‌లోని "పుట్టినిల్లు" ఆశ్రమంలో 15 కుటుంబాలకు రూ.15 వేల విలువ చేసే 20 రకాల నిత్యవసరాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ తమవంతుసాయంగా ముస్లిం కుటుంబాలకు సరుకులు అందించామని తెలిపారు. ప్రతి ఒక్కరూ సంపాదనలో కొంత భాగం దానం చేయాలని ప్రతి మతం బోధిస్తుందన్నారు. ప్రతి ముస్లిం రంజాన్ పండుగను సంతోషంగా జరుపుకోవాలని కోరారు. పేద ముస్లింలకు సహాయం చేయాలని కోరారు. ఈసందర్భంగా ముస్లిములు ట్రస్టు సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు ఓబుళపతి, లక్ష్మీనారాయణ, కీర్తన, మహేంద్ర, ఆయేషా భాను, సమీరా భాను, కరీమున్ని, అమీన పాల్గొన్నారు.

విద్యార్థులకు గ్లాసులు పంపిణీ

ప్రజాశక్తి - శింగనమల

మధ్యాహ్న భోజనంలో భాగంగా విద్యార్థులు రాగి జావ తాగడానికి మండలానికి 3,518 స్టీల్ గ్లాసులు వచ్చాయని మండల విద్యాశాఖాధికారి నరసింహరాజు తెలిపారు. వాటిని బుధవారం ఆయన మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు పంపిణీ చేశారు. మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలకు గ్లాసులు పంపిణీ చేయాలని హెచ్‌ఎంలను ఆదేశించారు. హెచ్‌ఎంలు సుజాతమ్మ, ఆనంద్, సాయినాథ్‌రెడ్డి, శ్రీనివాసులు, వెంకటరాముడునాయక్, ఎం.ఆర్.సి సిబ్బంది విజయశంకరరెడ్డి, రమేష్, వినయ్, కష్ణమూర్తి, సి.ఆర్.పిలు, తదితరులు పాల్గొన్నారు.

దేమకేతేపల్లి పాఠశాల వందేళ్ల సంబరాలు

ప్రజాశక్తి- చిలమత్తూరు

చిలమత్తూరు మండల పరిధిలోని దేమకేతేపల్లి పంచాయతీ కేంద్రంలోని మండల ప్రాథమిక పాఠశాల ఏర్పాటు చేసి వందేళ్లు పూర్తి కావడంతో ఆ పాఠశాలలో వందేళ్ల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పాఠశాల హెచ్‌ఎం ఆంజనేయులు మాట్లాడుతూ 26-05-1923 బ్రిటీష్ కాలంలోనే ఈ పాఠశాల నిర్మితమైందని అన్నారు. ఈ మేరకు అనంతపురం ఉమ్మడి జిల్లాలోనే 5వ పాఠశాల గా ఏర్పాటు చేశారని ఈ పాఠశాలలో చేరిన వారు అనేక మంది ఉన్నత పదవులలో ఉన్నారని అన్నారు. అప్పుడు కట్టిన పాఠశాల గది ఇప్పటి వరకు చెక్కు చెదరలేదని అన్నారు. వందేళ్ల చరిత్ర కలిగిన ఈ పాఠశాలను పూర్వ విధ్యార్థులు మరింత అభివృద్ధి చేసేందుకు ముందుకు రావాలని అన్నారు. ప్రస్తుతం ఈ పాఠశాలలో 1-5 తరగతుల వరకు 50 మంది విధ్యార్థులు ఉన్నారని ఇద్దరు ఉపాధ్యాయులు ఉన్నారని అన్నారు. బుధవారం వందవ వార్షికోత్సవంతో పాటు సర్వసతి పూజను నిర్వహించారు.

వందేళ్ల క్రితం నిర్మించిన పాఠశాల భవనం ముందు విద్యార్థులు

బాగేపల్లి న్యూస్ ...

సోమనాథ్ పురంలో సిపిఎంలో చేరిన కాంగ్రెస్, బిజెపి కార్యకర్తలతో సిపిఎం నాయకులు

సిపిఎం ప్రజాసంఘంలో చేరిక

ప్రజాశక్తి - చిలమత్తూరు

కాంగ్రెస్, బిజెపికి చెందిన పలువురు సిపిఎం ప్రజాసంఘాల్లోకి బుధవారం చేరారు. ఈ మేరకు సిపిఎం అభ్యర్థి డాక్టర్ అనీల్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్, బిజెపిలకు చెందిన కేర్యకర్తలు సిపిఎం విధానం నచ్చి పార్టీలో చేరారని అన్నారు. ఈ మేరకు సోమనాథపుర గ్రామ పంచాయతీ రాచెవారపల్లి, పాతపాళ్యం గ్రామపంచాయతీలకు చెందిన 300 మంది పార్టీలోకి చేరారని అన్నారు. ఈ మేరకు పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ కాంగ్రెస్, బిజెపి అభ్యర్థులు ఇరువురు భూ కబ్జాదారులని ఈ తరుణంలో రైతుల భూములను కాపాడే శక్తి సిపిఐ(ఎం)కే ఉందని అన్నారు. నిత్యజీవితంలో రైతులు కూలీలుగా ఉన్న తాము పూర్తిగా సిపిఎం అభ్యర్థి డాక్టర్ అనీల్ కుమార్‌ని బలపరుస్తూ పార్టీలో చేరామని అన్నారు.

మోడీ ప్రభుత్వాన్ని సాగనంపుదాం

పోస్టర్లు విడుదల చేస్తున్న నాయకులు

ప్రజాశక్తి-కనగానపల్లి

బిజెపి మతోన్మాద, కార్పోరేట్ అనుకూల ప్రైవేటీకరణ విధానాలను నిరసిస్తూ ఈనెల 14 నుండి 30 వరకు దేశవ్యాప్త ప్రచారంలో భాగంగా బుధవారం కనగానపల్లి మండలం కేంద్రంలో ప్రచార బేరి గోడపత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి బత్తల కదిరప్ప, సిపిఐ మండల కార్యదర్శి సుధాకర్ మాట్లాడుతూ సామాన్య ప్రజల సంక్షేమాన్ని గాలికి వదిలేసి నిత్యవసర వస్తువులు ధరలు అదుపు చేయడంలో మోడీ సర్కార్ వైఫల్యం చెందిందని విమర్శించారు.గత 9 సంవత్సరాల నుండి ఒక పథకం ప్రకారం మత విద్వేషాలు రెచ్చగొట్టడం మన భారత రాజ్యాంగాన్ని లౌకిక తత్వాన్ని విధ్వంసం చేయడం, కార్పొరేటర్ల దేశంగా మార్చడం చేస్తున్నదన్నారు. మోడీ చేస్తున్న దుర్మార్గాలను ప్రశ్నించే వారిపై కేసులు నమోదు చేయడానికి వెనుకాడటం లేదన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా, జిల్లాలో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం, వెనుకబడిన జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వకపోగా ఉత్తరాంధ్ర జిల్లాలకు తల మానికంగా ఉన్న విశాఖస్టీల్ ప్లాంట్ ను అమ్మేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో ప్రధానమైన రాజకీయ పార్టీలు మోడీని ఒక్క మాట అనడానికి భయపడుతున్నాయని విమర్శించారు. మోడీ నియంతత్వ విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 14 నుండి 30వ తేదీ వరకు దేశవ్యాప్త ప్రచారం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం, సిపిఐ నాయకులు గోవిందు, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎస్పీ మాధవరెడ్డిని కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేస్తున్న చిలకం

ధర్మవరానికి ఐపిఎస్ అధికారిని నియమించండి

ప్రజాశక్తి - ధర్మవరం టౌన్

ధర్మవరం డివిజన్‌కు ఐపిఎస్ అధికారిని నియమించి శాంతి భద్రతలను కాపాడాలని జనసేనపార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి ఎస్పీ మాధవరెడ్డిని కోరారు. ఇటీవల సత్యసాయి జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన మాధవరెడ్డిని చిలకం మధుసూదన్‌రెడ్డి బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించి శుభాకాంక్షలు తెలి పారు. ధర్మవరంలో శాంతిభద్రతలను నిరంతరం కాపాడాలని ఆయన ఈసందర్భంగా ఎస్పీని కోరారు. అదేవిధంగా అడిషనల్ ఎస్పీ రామకృష్ణప్రసాద్‌ను కూడా మర్యాదపూర్వకంగా కలిశారు. ఈకార్యక్రమంలో ఆపార్టీ జిల్లా ప్రధానకార్యదర్శులు పత్తి చంద్రశేఖర్, అబ్దుల్ అబు, పుట్టపర్తి పట్టణ అధ్యక్షులు బొగ్గరం శ్రీనివాసులు, నాయకులు తిరుపతేంద్ర తదితరులు పాల్గొన్నారు.

2 నుంచి వేసవి శిక్షణ శిబిరం

కొత్తచెరువు: కొత్తచెరువు మండల క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మే 2 వ తేదీ నుంచి 31 వ తారీకు వరకు కొత్తచెరువు జూనియర్ కళాశాల మైదానం నందు వేసవి శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నట్లు మండల క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు విజయ్ కుమార్ తెలిపారు. ఈ అవకాశాన్ని కొత్తచెరువు , బుక్కపట్నం , పుట్టపర్తి మండలాలకు చెందిన 8 నుంచి 18 సంవత్సరాల వయస్సు గల యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శిక్షణ శిబిరంలో క్రీడాకారులకు టీ షర్టు, క్రీడా సామాగ్రి అసోసియేషన్ వారు సమకూరుస్తారని చెప్పారు. ఈ శిక్షణ శిబిరం ఉదయం 6 నుంచి 8 వరకు సాయంత్రం 4:30 నుంచి 6:30 గంటల వరకు జరుగుతుందని వివరించారు. శిక్షణ శిబిరంలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను జిల్లా స్థాయి శిక్షణ శిబిరానికి పంపనున్నట్లు ఆయన తెలిపారు. మరిన్ని వివరాలకు అసోసియేషన్ కోచ్ భాస్కర్ బాబుని(9908756785) సంప్రదించాలని విజయ్ కుమార్ కోరారు.

హౌసింగ్ ఎఇగా సుదర్శన్‌యాదవ్

ప్రజాశక్తి - గుడిబండ

గుడిబండ మండలం హౌసింగ్ ఎఇగా సుదర్శన్ యాదవ్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన గతంలో గోరంట్ల మండలంలో హౌసింగ్ వర్క్ఇన్స్‌పెక్టర్‌గా విధులు నిర్వహిస్తూ ఉద్యోగోన్నతిపై గుడిబండ మండలానికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుడిబండ మండలంలోని హౌసింగ్ లబ్ధిదారులకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని చెప్పారు.

చలివేంద్రం ఏర్పాటు

గుడిబండ : గుడిబండ తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ నాగభూషణం ఆధ్వర్యంలో బుధవారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ప్రతిరోజు వివిధ గ్రామాల నుంచి వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజల సౌకర్యార్థం చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ మహబూబ్ పీరా, ఆర్ఐ మహమ్మద్ బిలాల్, గ్రామ కార్యదర్శులు త్యాగరాజస్వామి, నరసింహమూర్తి, రామప్ప రాజు, తిప్పేస్వామి, దీపారాణి, నేత్రావతి, రాధమ్మ, విఆర్ఎలు నరసింహమూర్తి, నరసప్ప తదితరులు పాల్గొన్నారు.

ఓబుల దేవర చెరువు : ఓడిచెరువు మండల రెవిన్యూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని తహశీల్దార్ శ్రీధర్ బుధవారం ప్రారంభించారు. వేసవి కాలంలో వివిధ పనుల కోసం కార్యాలయానికి వచ్చే ప్రజల సౌకర్యార్థం ఈ చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు. ఈకార్యక్రమంలో ఈవోఆర్డీ రాజశేఖర్, రెడ్డప్ప, వైసీపీ నాయకులు మజీద్, విఆర్ఓలు, విఆర్ఎలు, డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ కేంద్రాలను సద్వినియోగం చేసుకోండి

కొత్తచెరువు: కొత్త చెరువు సచివాలయం 2, 3 లో ఏర్పాటు చేసిన ఆధార్ కార్డుల నమోదు కేంద్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ రామాంజనేయ రెడ్డి తెలిపారు నూతనంగా ఆధార్ తీయించుకోవాలన్నా, అప్డేట్, ఫోన్‌లింక్ చేయించుకోవాలన్నా ఈ కేంద్రాల వద్దకు దరఖాస్తు ఫారంతో పాటు రేషన్, ఆధార్ కార్డు తీసుకొని వెళ్లాలన్నారు.

లోకోస్‌యాప్‌పై శిక్షణ

గాండ్లపెంట : స్థానిక ఐకెపి కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పది మండలాల ఏపీఎం. సీసీలు. వివోలకు లోకోస్‌పై మూడు రోజుల శిక్షణ తరగతులు ప్రారంభించారు. ఎపిఎం సూర్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ శిక్షణ తరగతులకు వెలుగు పీడీ నరసయ్య మాట్లాడుతూ రాబోయే రోజుల్లో లోకోస్ యాప్ ద్వారానే లావాదేవీలు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో. సీసీలు మోహన్ రెడ్డి, చెన్నకేశవులు, వరప్రసాద్, షాకీర్‌తో పాటు 10 మండలాల ఎపిఎంలు, సిసిలు, విఒలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో కంటి దోష నివారణకు 'కంటి వెలుగు'

బత్తలపల్లి : విద్యార్థులు కంటిచూపు తక్కువైనప్పుడు విద్యలో రాణించలేక మనోవేదన చెందుతుంటారని వాటి నివారణ కొరకే రాష్ట్ర ప్రభుత్వం కంటి వెలుగు పథకం కింద విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి, ఉచితంగా అద్దాలు పంపిణీ చేస్తోందని వైద్యాధికారి గంగిరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని బత్తలపల్లి బాలికల ఉన్నత పాఠశాల, మాల్యవంతం ఉన్నత పాఠశాల, నల్లబోయనపల్లి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వైద్యాధికారుల సమక్షంలో అద్దాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ రాజశేఖర్, పర్యవేక్షకులు చంద్రశేఖర్‌రెడ్డి, ఎంఎల్‌హెచ్‌పి సోనీబాయి, సునీత, శ్రీదేవి, ఎంపిహెచ్‌పి తిరుపాలు, విహెచ్ఎస్ రాధమ్మ, రాధా మహేశ్వరి, ఇన్‌ఛార్జి హెచ్‌ఎంలు పద్మావతి, వెంకటరాముడు, ప్రహ్లాద తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ప్రభుత్వంలో ప్రజలకు కష్టాలు

రొద్దం : జగన్నన్న ప్రభుత్వంలో ప్రజలు తీవ్ర కష్టాలు ఎదుర్కొంటున్నట్లు తెలుగుదేశం పార్టీ నాయకులు విమర్శించారు. మండలంలోని క్లస్టర్ 1లోఇదేమి కర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని మోపర్లపల్లిలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఈ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి ప్రజలు తీవ్ర కష్టాలు ఎదుర్కొతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచి మహాలక్ష్మి, నాయకులు ప్రభాకర్, శంకరప్ప, మంజునాథ్, పెద్దన్న, క్రిష్టప్ప, ఆదినారాయణ, అశోక్, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందు

కదిరి టౌన్ : నల్లచెరువు మండలం లోని ఉప్పర్లపల్లి గ్రామంలో రంజాన్ ఉపవాసం చేస్తున్న ముస్లిం సోదరులకు వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ హరి ప్రసాద్ ఇఫ్తార్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బత్తల వెంకటరమణ ,లీగల్ సెల్ రాష్ట్ర నాయకులు లింగాల లికేశ్వర రెడ్డి, పట్టణ అధ్యక్షులు బావుద్దీన్, దశరథ్ నాయుడు, శ్రీధర్‌రెడ్డి, కల్లిపల్లి హరి, గట్ట హరి, శేఖర్‌రెడ్డి, మతపెద్దలు, ముతవలి హైదర్ వలి, అంజి వాల్మీకి, బబాఖాన్, ముస్తఫా, కరీం, అక్బర్, బత్తల యువసేన తదితరులు పాల్గొన్నారు.

ఇఫ్తార్‌విందులోముస్లిం సోదరులు, నాయకులు

అంకితభావంతో పనిచేయాలి : కలెక్టర్

ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్

శ్రీ సత్య సాయి జిల్లా కార్యాలయాల్లో పనిచేస్తున్న జిల్లా అధికారులు తమ శాఖల పట్ల శ్రద్ధతో పనిచేస్తూ క్రింది స్థాయి ఉద్యోగులతో పని చేయించాలని కలెక్టర్ అరుణ్ బాబు సూచించారు. ఈ మేరకు ఆయన బుధవారం జిల్లాలోని పలు శాఖలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లాలో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా అధికారులు జిల్లా కార్యాలయాలలో నెలకొనన పలు అసౌకర్యాలు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పుట్టపర్తి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఎదురుగా ఉన్న జిల్లా కార్యాలయాలను ఆయన తనిఖీ చేశారు. తొలుత జిల్లా వైద్యాధికారి ఎస్వీ కృష్ణారెడ్డి కార్యాలయానికి వెళ్లి అక్కడ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. కార్యాలయంలోని సౌకర్యాలను పరిశీలించారు. పక్కనే ఉన్న వ్యవసాయ శాఖ కార్యాలయం, అనుబంధ శాఖలను తనిఖీ చేసి వ్యవసాయ అధికారి సుబ్బారావుతో పలు విషయాలను చర్చించారు. రైతులకు విత్తనాలను సకాలంలో అందించేలా చర్యలు తీసుకోవాలని, క్షేత్రస్థాయిలో అధికారులు పనితీరును పరిశీలించాలని సూచించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ సాధికారిక సంస్థ, డిఆర్‌డిఎ, జిల్లా పంచాయతీ శాఖ, జిల్లా నీటి యాజమాన్య సంస్థ సంబంధించిన అనుబంధ శాఖల కార్యాలయాలను సందర్శించారు. పుట్టపర్తి రెవెన్యూ కార్యాలనికి వెళ్లి అక్కడి ఉద్యోగస్తులకు కేటాయించిన గదులను పరిశీలించారు. రెవెన్యూ పరంగా ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆర్డీవో భాగ్యరేఖకు సూచించారు. పుట్టపర్తి తహశీల్దార్ కార్యాలయానికి వెళ్లి ఉద్యోగస్తులు వివరాలు వారికి అందుతున్న సౌకర్యాలను తెలుసుకొని రికార్డుల గది పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో భాగ్యరేఖ, డిప్యూటీ తహశీల్దార్ నరసింహులు, కలెక్టర్ సిసి తదితరులు పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

ప్రశంసాపత్రాలతో విద్యార్థులు

ఒలంపియాడ్ పరీక్షల్లో గ్లోబల్ జెన్ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

పెనుకొండ : నేషనల్ లెవెల్ ఇండియన్ టాలెంట్ ఒలంపియాడ్ పరీక్షలలో పట్టణంలోని గ్లోబల్ జెన్ పాఠశాల విద్యార్థులు 94 మంది మెడల్స్ సాధించినట్లు ఆ పాఠశాల చైర్మన్ యు. శ్రీనివాసులు తెలిపారు. పాఠశాలకు చెందిన కె. హర్షిత్ సాయి 6వ ర్యాంక్, టి. లిఖిలేష్ రెడ్డి 147వ ర్యాంక్, కె. ధనస్సు 19 ర్యాంక్ సాధించినట్లు తెలిపారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులను ఈసందర్భంగా ఆయన అభినందించి ఇలాంటి విజయాలు మరిన్ని సాధించాలని కోరారు. అదేవిధంగా నేషనల్ లెవెల్ లో 94 మెడల్స్ సాధించినందుకు విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మంచివాణి తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు ప్రారంభం

ప్రజాశక్తి, గోరంట్ల

మండలంలో వడిగేపల్లిలో ఎంపి నిధులు రూ. 41 లక్షలతో ఏర్పాటు చేసిన సీసీ రోడ్డును ఎమ్మెల్యే శంకర్‌నారాయణ, ఎంపి గోరంట్ల మాధవ్, ఎమ్మెల్సీ మంగమ్మ బుధవారం ప్రారంభించారు ఈ సందర్భంగా ఎంపీ మాధవ్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి జగన్ అంత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నారన్నారు. అనంతరం వడిగేపల్లి లో గడప గడప మన ప్రభుత్వం కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఎమ్మెల్యే గ్రామ సచివాలయానికి వెళ్లి సచివాలయం ఉద్యోగుల పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రమీల మూర్తి, జెడ్పీటీసీ జయరాం నాయక్, వైస్ ఎంపీపీ నాగభూషణ్ రెడ్డి, సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ శంకర్ రెడ్డి, వైసీపీ సీనియర్ నాయకులు శంకర్ నాయక్, నరసింహమూర్తి, నాగభూషణ్ రెడ్డి, తహశీల్దార్ రంగనాయకులు, ఎంపిడిఒ రఘునాథ్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

రోడ్డును ప్రారంభిస్తున్న ఎంపీ, తదితరులు

కొనసాగుతున్న అన్నా క్యాంటీన్

ప్రజాశక్తి -పెనుకొండ

టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సవితమ్మ ఆధ్వర్యంలో పట్టణంలోని ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ అన్నక్యాంటీన్ కొనసాగుతోంది. ఈ సందర్భంగా 59వరోజు సవితమ్మ కార్యాలయంలో 5 రూపాయలకే ఎన్టీఆర్ అన్నా క్యాంటిన్ వద్ద వద్ద భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు గుట్టూరు మాజీ సర్పంచి సూర్యనారాయణ, ఆడదాకులపల్లి మాజీ సర్పంచ్ ప్రసాద్, త్రివేంద్రనాయుడు, నంజప్ప తదితరులు పాల్గొన్నారు.

భోజనం వడ్డిస్తున్న సవితమ్మ

వాసవాంబ సంస్థ సేవలు ప్రశంసనీయం

ప్రజాశక్తి - ధర్మవరం టౌన్

పట్టణంలోని శివారు ప్రాంతాలైన ఎల్‌సికె పురం, కేతిరెడ్డి కాలనీ, ఇందిరమ్మ కాలనీ, ఆర్టీసీ బస్టాండ్ తదితర ప్రాంతాలలో పేద ఆర్యవైశ్యులు ఎవరైనా మృతిచెందితే వారికి ఆర్థిక సహాయం అందించడంలో వాసవాంబ స్వచ్ఛంద సేవా సంస్థ చేస్తున్న సేవలు ప్రశంసనీయమని ప్రముఖ సంఘ సేవకులు వంకదారి నాగరాజు అన్నారు. ఈ మేరకు ఆయన బుధవారం తన నివాసంలో వాసవాంబ స్వచ్ఛంద సేవా సంస్థకు వంకదారి తన భార్య గాయత్రితో కలసి రూ. 5వేల రూపాయల విరాళం అందజేశారు. భవిష్యత్తులో వాసవాంబ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమాలకు ఆర్థికంగా తోడ్పాటునందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వాసవాంబ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు సత్రసాల నారాయణశెట్టి, ఉపాధ్యక్షులు జయంతి అమర్, సభ్యుల మేడా జయవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

ప్రజాశక్తి - ఓబుళదేవరచెరువు

మండలం పరిధిలోని అల్లాపల్లి పంచాయతీ కొక్కంటి పల్లికి చెందిన అన్వర్ సాబ్ కుమారుడు బషీర్ (38) ఇటీవల సున్నంపల్లి క్రాస్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. విషయం తెలుసుకొన్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి బషీర్ మృతదేహాన్ని సందర్శించి మృతుని కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

బాధితులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే

వైసిపితోనే రాష్ట్రాభివృద్ధి

బత్తలపల్లి, పుట్టపర్తి మండలాల్లో స్థానికుల సమస్యలు తెలుసుకుంటున్న కోటి సూర్యప్రకాస్‌బాబు, ఎమ్మెల్యే

బత్తలపల్లి : వైసిపితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ఎపి కురుబ కార్పోరేషన్ చైర్మన్ కోటి సూర్యప్రకాష్ బాబు అన్నారు. మండల కేంద్రమైన బత్తలపల్లిలోని వడ్డెర కాలనీ, విద్యాధరి పాఠశాల, టీచర్స్ కాలనీల్లో బుధవారం 'మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఇంటి వద్దకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంచారు. ఇంటి యజమానుల అనుమతితో ఇంటికి జగన్ స్టిక్కర్లు అతికించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాకే గోపాల్, ఈడిగకృష్ణ,కొండారుపల్లి శేఖర్, వడ్డె తిరుపతయ్య, గృహసారథులు, వాలెంటీర్లు, సచివాలయ కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

పుట్టపర్తి రూరల్ : పుట్టపర్తి మండల పరిధిలోని పైపల్లిలో బుధవారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పై పల్లి గ్రామంలో ఆయనకు ఘన స్వాగతం లభించింది. అనంతరం ఆయన ఇంటింటికి వెళ్లి గ్రామస్తుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అందులో కొన్నింటిని అక్కడికక్కడే పరిష్కరించారు. మరికొన్నింటిని అక్కడే ఉన్న అధికారులు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఎవి. రమణారెడ్డి, జెడ్పీటీసీ లక్ష్మీనరసమ్మ, మండల కన్వీనర్ నరసారెడ్డి, నాయకులు గంగాధర్, తిరుపాల్ నాయక్, మాధవప్ప, కన్యాకుమారి, మురళి,పెడబల్లి శ్రీనివాస్ నాయక్ తదితరులతో పాటు తహశీల్దార్ నవీన్ కుమార్, ఎంపీడీవో అశోక్ కుమార్ రెడ్డి, ఎపిడి రఘునాథ్ రెడ్డి, ఏవో మధుసూదన్ రెడ్డితో పాటు వివిధ శాఖల అధికారులు వైసీపీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి సహకరించండి

ప్రజాశక్తి-హిందూపురం

హిందూపురం నియోజకవర్గ అభివృద్ధికి పూర్తిస్థాయిలో సహకరించాలని జిల్లా కలెక్టర్ అరుణ్ బాబును ఎమ్మెల్సీ ఇక్బాల్ కోరారు. బుధవారం పుట్టపర్తిలోని కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్‌ను ఇక్బాల్ కలిశారు. ఈ సందర్భంగా నియోజక వర్గ సమస్యలపై ఈ సందర్భంగా వారు చర్చించారు.

సిబ్బందికి అవగాహన కల్పిస్తున్న అధికారులు

అగ్నిమాపక వారోత్సవాలు

ప్రజాశక్తి-హిందూపురం

అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా బుధవారం పట్టణంలోని ఎఆర్ ఆసుపత్రిలో అగ్నిమాపక అధికారి ప్రభాకర్ ఆధ్వర్యంలో అగ్నిప్రమాదాలపై వైద్యులకు, సిబ్బందికి అవగాహన కల్పించారు. ఆసుపత్రిలో ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం జరిగినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు, అడ్మిషన్‌లో ఉన్న పేషెంట్లను అగ్ని ప్రమాదం జరిగినప్పుడు బయటికి ఎలా తీసుకురావాలనే అంశాలపై అవగాహన కల్పించారు. అగ్ని ప్రమాదం జరిగినప్పుడు లిఫ్టులు వాడకూడదని సూచించారు. వీటిపై మాక్‌డ్రిల్ ద్వారా చూపించి, కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు అమర్నాథ్ రెడ్డి, నర్సులు, సిబ్బందితో పాటు అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

నిరుపేదలకు రంజాన్ తోఫా పంపిణీ

ప్రజాశక్తి గోరంట్ల

రంజాన్ సందర్భంగా పట్టణంలో టిడిపి మైనార్టీ యువ నాయకుడు ఉమర్ ఖాన్ బుధవారం రంజాన్‌తోఫాను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన తన నివాసంలో 200 మంది నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఉమర్ ఖాన్ పేదవారి కోసం తన వంతు సహాయ సహకారాలు అందిస్తుండటం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

తోఫా పంపిణీ చేస్తున్న దృశ్యం

తల్లిమడుగులో ఘర్షణ

కనగానపల్లి : మండల పరిధిలోని తల్లిమడుగు లో బుధవారం ఘర్షణ చోటు చేసుకుంది. స్థానికులు పోలీసులు అందించిన సమాచారం మేరకు తల్లిమడుగు గ్రామంలో రోడ్డు ప్రక్కన టీడీపీ సానుభూతిపరులు దుకాణాలు ఏర్పాటు చేసుకొని జీవనం సాగిస్తున్నారు. అయితే వాటి వెనుక అధికార పార్టీకి చెందిన కార్యకర్తల నివాసగృహాలు ఉన్నాయి. తమ ఇళ్ల ముందు ఉన్న దుకాణాలు తొలిగించాలని వైలి వైసీపీ సానుభూతి పరులు వారిని కోరారు. తాము ప్రభుత్వ స్థలం లో దుకాణాలు ఏర్పాటు చేసుకున్నామని చెప్పారు. అయితే తమ ఇళ్ల ముందు దుకాణాలు ఉండకూడదని పట్టుపట్టిన వైసిపి సానుభూతి పరులు దుకాణాలను తొలగించడానికి ప్రయత్నించారు. ఈ సందర్భంగా దుకాణదారులకు జరుగుతున్న నష్టంపై వీడియో తీసున్న వ్యక్తులపై వైసీపీ సానుభూతిపరులు ఘర్షణకు దిగారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి ఇరువర్గాలను స్టేషన్‌కు పిలిపించారు.ఇదే సందర్భంలో తల్లి మడుగు సర్పంచి పోలీస్ స్టేషన్ కు వచ్చే క్రమంలో వైసీపీ మండలకన్వీనర్ అమర్ నాథ్ రెడ్డి అనుచరుడు పోలిస్టేషన్ ఎదుటనే బీసీ సర్పంచిని చంపుతామంటూ భయపెట్టి దాడికి యత్నించాడు. ఇది గమనించిన పోలీసులు అడ్డుకున్నారని సర్పంచి రామాంజినేయులు తెలిపారు. తల్లిమడుగు గ్రామానికిచెందిన 27 మంది ఇరువర్గాలపై కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ హనుమంత్ రెడ్డి తెలిపారు.

పోలీసుల అదుపులో హత్య కేసు నిందితులు

హిందూపురం : హిందూపురం రూరల్ మండలం చలివెందుల గ్రామంలో గత సంవత్సరం జరిగిన షేక్ బాబ్జాన్ (45) హత్య కేసులో ముగ్గురు నిందితులను రూరల్ పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. అందుకు సంబందించిన వివరాలు... చలివెందల గ్రామానికి చెందిన షేక్ బాబ్జాన్ (45) జనవరి 26వ తేదీ సాయంత్రం ఇంటి నుండి వెళ్లి తిరిగి రాలేదని అతని భార్య షేక్ రజియా ఫిర్యాదు చేసింది. పోలీసులు దీనిని మిస్సింగ్ కేసుగా నమోదు చేశారు. అయితే బాబ్జాన్ తన పొలానికి నీళ్లు పెట్టి ఇంటికి తిరిగి వస్తుండగా దారిలో చలివెందుల చెందిన ముర్తప్ప అనే వ్యక్తి పొలంలో అడవి పందుల కోసం వేసిన కరెంటు తీగలకు తగిలి మృతిచెందాడని ఆ సమయంలో పందులు ఏమైనా పడినాయేమో అని అక్కడికి వెళ్లిన చాకలి క్రిష్టప్ప, క్రిష్టప్ప, గొల్ల శ్రీరాములు అనే ముగ్గురు శవాన్ని చూసి తమ మీదకు నేరం వస్తుందేమో అని ఎవరికీ చెప్పకుండా వారి గ్రామానికే చెందిన నరేష్ అనే వ్యక్తితో ఆటో తెప్పించుకొని వారి గ్రామ సమీపంలో ఉన్న హంద్రీనీవా కాలువలో శవాన్ని పూడ్చి వేశారు. నిందితుల్లో ఒకరైన శ్రీరాములు మద్యం తాగి గ్రామంలో బయటకు చెప్పగా, ఈ విషయం ఆ నోట ఈ నోటా పడి పోలీసులకు పోలీసులు ఈ ముగ్గురిని అదపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. విచారణ అనంతరం వివరాలను వెల్లడిస్తామని సిఐ కృష్ణారెడ్డి తెలిపారు.

పాముకాటుతో బాలుడు మృతి

తనకల్లు : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద బుధవారం పాముకాటుతో మదన్ (3) అనే బాలుడు మృతి చెందాడు. నల్లచెరువు మండలం ఎస్సీ కాలనీకి చెందిన శంకర్ తన భార్య సుమిత్రను కాన్పు కోసం తనకల్లు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చాడు. ఈ క్రమంలో తన మూడేళ్ల కుమారుడుని కూడా వెంటబెట్టుకొని వచ్చాడు బుధవారం మధ్యాహ్నం ఆసుపత్రి ఆవరణంలో బాలుడు ఆడుకుంటుండగా పాము కాటు వేసింది. గమనించిన కుటుంబసభ్యులు డాక్టర్ వద్దకు తీసుకువెళ్లగా పాముకాటుతో అప్పటికే మదన్ మృతిచెందినట్లు ధృవీకరించారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాంభూపాల్ యాదవ్ తెలిపారు.

ద్విచక్ర వాహనాల వేలం

గోరంట్ల: పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్సైజ్ కేసుల్లో పట్టుబడిన 31 ద్విచక్ర వాహనాలను బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్‌వద్ద ఎక్సైజ్ సూపరింటెండెంట్ రవికుమార్ ఆధ్వర్యంలో బహిరంగ వేలం నిర్వహించారు ద్విచక్ర వాహనాల వేలంలో 7,22,750రూపాలు వచ్చినట్లు సిఐ సుబ్బరాయుడు తెలిపారు.

చలివేంద్రాలు ఏర్పాటు చేయండి

బత్తలపల్లి : బాటసారులు, ప్రజల దాహార్తిని తీర్చేందుకు విరివిరిగా దాతలు చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని తహశీల్దార్ యుగేశ్వరిదేవి అన్నారు. బుధవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో సిబ్బంది సహకారంతో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని డిప్యూటీ తహశీల్దార్ హరిప్రసాద్‌తో కలసి తహశీల్దార్ ప్రారంభించారు. దాతలు ముందుకు వచ్చి ప్రయాణీకులు, ప్రజలకు అనుకూలంగా ఉండే ప్రాంతాల్లోనూ చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్ సునీత, వైసిపి మండల కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి, విఆర్ఒలు రవికాంత్‌రెడ్డి, గోవిందరాజులు, దామోదర్, మనోజ్, భరధ్వజ్‌బాబు, నాగేంద్రకుమార్, నరసింహులు, ప్రసాద్, విఆర్ఎలు, వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఎన్ఎస్ఎస్ శిబిరం

అనంతపురం : ఎన్ఎస్ఎస్ శిబిరంలో భాగంగా నాల్గవ రోజైన బుధవారం ఎస్ఎస్‌బిఎన్ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ నగరూరు రసూల్ ఆధ్వర్యంలో మొక్కలు నాటడంతో పాటు డ్రగ్ అబ్యూస్ ర్యాలీ నిర్వహించారు. దెయ్యాలకుంటపల్లి గ్రామంలో ఉదయం యోగా నిర్వహించారు. అనంతరం వెంకటాపురం హైస్కూల్ దెయ్యాలకుంటపల్లి గ్రామంలో ఎన్ఎస్ఎస్ వలంటీర్స్ మొక్కలు నాటారు. వాటికి గ్రామ ప్రజలు నీరు పోసి సంరక్షించాలని కోరారు. ఆజాదీకా అమత మహోత్సవంలో భాగంగా వలంటీర్లు గ్రామంలో ప్రజలకు మాదకద్రవ్యాలను వాడరాదని, వాటి వల్ల జీవితాలు నాశనం అవుతాయని, మద్యం తాగడం ఆరోగ్యానికి హానికరమని, ధూమపానం ఆరోగ్యానికి చేటు, మత్తు పదార్థాలను విడనాడండి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయండి అని, నినదిస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తూ, గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో హైస్కూల్ టీచర్లు అనురాధ, నాగరత్న, శోభారాణి, రామలక్ష్మమ్మ, గ్రామ ప్రజలు సత్యనారాయణరెడ్డి, నాగేంద్ర, వెంకటమ్మ, రాములమ్మ ఉమాదేవి యంగమ్మ, కష్ణారెడ్డి, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పాల్గొన్నారు.

అల్ట్రాటెక్ సిమెంట్ ఆధ్వర్యంలో చలివేంద్రం

తాడిపత్రి రూరల్ : వేసవిని దష్టిలో ఉంచుకుని ప్రజల దాహార్తి తీర్చేందుకు అల్ట్రాటెక్ సిమెంట్స్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని బుగ్గ గ్రామం వద్ద చలివేంద్రాన్ని బుధవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అల్ట్రాటెక్ యాజమాన్యం మాట్లాడుతూ బుగ్గ గ్రామ పరిధిలో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు నిత్యం ఏదో అవసరం మీద బుగ్గ మీదుగా ప్రయాణం చేస్తుంటారని, వేసవి వేడి అధికంగా ఉన్న నేపథ్యంలో వారి దాహార్తిని దష్టిలో తీర్చేందుకు చలివేంద్రం ప్రారంభించామని అడ్మినిస్ట్రేషన్ శ్రీఅంజన్న ప్రకాష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్ట్రాటెక్ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆకుతోటపల్లెలో గుండె వైద్యశిబిరం

అనంతపురం : శ్రీకష్ణదేవరాయ విశ్వవిద్యాలయం ఔషధ కళాశాల జాతీయ సేవా పథకం యూనిట్ వన్ ఆధ్వర్యంలో కిమ్స్ సవేరా హాస్పిటల్ సహకారంతో ఆకుతోటపల్లి మేజన్ గ్రామపంచాయతీ సర్పంచ్ చిత్ర గురుప్రసాద్ సమన్వయంతో స్థానిక ఎంపీపీ స్కూల్‌లో బుధవారం ఉచిత గుండె వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో ఆకుతోటపల్లి ప్రజలు 200 మందికి పైగా ఆరోగ్య పరీక్షలు చేయించుకోన్నారు. బీపీ, షుగర్, ఈసీజీ, టుడి ఎకో వంటి గుండె పరీక్షలు ఉచితంగా చేసి మందులు పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య మాచిరెడ్డి రామకష్ణారెడ్డి, ఎస్కేయూ కాలేజ్ ఆఫ్ ఫార్మాసిటికల్ సైన్సెస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి. సోమశేఖర్ గుండె ప్రాముఖ్యతను వివరించారు. ఆచార్య మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ నిత్యజీవితంలో పొరపాట్లను సరిదిద్దుకుంటే గుండె సంబంధిత సమస్యలను నివారించవచ్చు అన్నారు. విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ డి.మురళీధర్ జాతీయ సేవా పథకం, వైద్య శిబిరాల గురించి వివరించారు. ఔషధ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ వలంటీర్స్ ప్రజలకు మరింత సేవ చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పి.సత్య సౌమ్య మాట్లాడుతూ సేవా మార్గాలు అనేకం ఉన్నాయి, అందులో మానవ సేవ ఉత్తమమన్నారు. కిమ్స్ సవేరా హాస్పిటల్ కార్డియాక్ విభాగం డాక్టర్ శ్రీనివాసులు సేవలందించారు. ఔషధ కళాశాల బోధన, బోధనేతర సిబ్బంది, డైరెక్టర్ ప్రొఫెసర్ జివి రమణ, విశ్వవిద్యాలయం సెంటర్ వైద్యాధికారి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు

DHARMAVARAM MUNICIPALITY

IFB Tender Notice N0.203,211,212,214,217,218,219,246,247,248 & 250/GGMP/2022-23/E2.

IFB Tender Notice No.111,159,176,185,192,194,196,197,199,222, 224,225,229,231,234,237,238,239,251,266 to 273/General Funds/2023-24/E1.

'e' procurement Tender Notice No.203,211,212,214,217,218,219,246,247,248 & 250/GGMP/2022-23/E2 under GGMP 2022-23 & Tender Notice No.111,159,176, 185,192,194,196,197,199,222,224,225,229,231,234,237,239,251,266 to 267/General Funds/2023-24/E1 under General Funds 2022-2023 & General Funds 2023-2024 With value of work Rs.1.28 Laksh to Rs.21.75 Laksh & Details of name of work, Tender document, Eligibility Criteria, Bid Submission & Price bid opening date and EMD details etc., may be seen on **'e'-procurement website-https://tender.apeprocurement.gov.in.**

Sd// Commissioner, Dharmavaram Municipality.